# టిడిపి కార్యాలయంలో ఉగాది వేడుకలు

**-పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి దంపతులు**

**-పంచాంగ శ్రవణంలో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు**





**కందుకూరు పెన్ పవర్ మార్చి 19:**

శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది వేడుకలు కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులు పూజల్లో పాల్గొన్నారు. శేషాచార్యులు పంచాంగ శ్రవణం చేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా శేషాచార్యులు పంచాంగ శ్రవణం చేస్తూ... కొత్త ఏడాదిలో వర్షాలు సమృద్ధిగా సకాలంలో కురుస్తాయని, వ్యవసాయ అభివృద్ధి జరిగి రైతులకు బాగా కలిసి వస్తుందని తెలిపారు. రాజకీయపరంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు మరింత బలపడతాయని అన్నారు. రాష్ట్రం మరింత పురోభివృద్ధిలో పయనిస్తూ, పారిశ్రామికంగా అద్భుతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధికి అడ్డుపడే ప్రతిపక్షాలకు పరాభవం తప్పదని పంచాంగం వినిపించారు. కొత్త ఏడాదిలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు పట్ల ప్రజాభిమానం ఎన్నో రెట్లు పెరుగుతుందని, కందుకూరు నియోజకవర్గ చరిత్రలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదగడం ఖాయమని తెలిపారు. అంతకుముందు డిఎస్పీ బాలసుబ్రమణ్యం, కందుకూరు సిఐ అన్వర్ బాషా, పట్టణ ఎస్సై శివనాగరాజు, పలువురు బిజెపి, టిడిపి నేతలు ఎమ్మెల్యేకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు ఘట్టమనేని హరిబాబు, బిజెపి నాయకులు వరప్రసాదరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఏపీ ఈడబ్ల్యూడిఐ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, షేక్ రూబీ, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీనివాసరావు, పొడపాటి నరసింహం,చుండూరి శ్రీనివాసరావు, సవిడిబోయిన వెంకటకృష్ణ, మేడా మల్లికార్జున, గుమ్మా శివ, మంచిరాజు మురళి, ఉన్నం కొండలరావు, రాధాకృష్ణ, కల్లూరి శైలజ, ముచ్చు లక్ష్మీరాజ్యం, అశ్విని, పార్వతి, కామాక్షి నాయుడు, హేమ ప్రియాంక, కుమారి, ద్రాక్షాయిని, శ్రీలక్ష్మి, పద్మజ భవనాసి వెంకటేశ్వర్లు, మచ్చా మనోహర్, నల్లూరి సూర్యనారాయణ, నాదెళ్ల మధు, అత్తంటి శివకృష్ణ , నీలిశెట్టి శివరామకృష్ణ, జక్కుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# గిద్దలూరులో స్పెషల్ ఆఫీసర్ పాలన ప్రారంభం

*ఎం. వెంకట శివరామిరెడ్డి బాధ్యతలు స్వీకరణ*



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 19**

గిద్దలూరు పురపాలక సంఘంలో మున్సిపల్ ఎన్నికలతో ఏర్పడిన ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగియడంతో, పురపాలనలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. వెంకట శివరామిరెడ్డి గిద్దలూరు పురపాలక సంఘానికి స్పెషల్ ఆఫీసర్‌గా పురపాలక సంఘ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా ఎన్నికై మున్సిపల్ కార్యవర్గం బాధ్యతలు చేపట్టే వరకు పట్టణ పరిపాలన మొత్తం స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కొనసాగనుంది. ప్రజా ప్రతినిధుల స్థానంలో ఇప్పుడు అధికారులు నేరుగా పాలన నిర్వహించనున్నారు. పట్టణంలోని అభివృద్ధి కార్యక్రమాలు, నిత్యావసర సేవలు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగించే దిశగా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ, గిద్దలూరు పట్టణ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పట్టణంలో శుభ్రత, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, రహదారుల అభివృద్ధి వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలను సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, సిబ్బందిని సమన్వయం చేస్తామని తెలిపారు. అలాగే, పట్టణ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తామని వెల్లడించారు. ప్రజలు కూడా పురపాలక సంఘానికి సహకరించి, శుభ్రత, పన్నుల చెల్లింపు వంటి అంశాల్లో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మున్సిపల్ పదవీకాలం ముగియడంతో ఎన్నికల వరకు స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగనుండగా, ప్రజాప్రతినిధులు 'మాజీలు'గా మారారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలు పరిపాలనలో మార్పులను ఆసక్తిగా గమనిస్తున్నారు. మొత్తంగా, గిద్దలూరు పురపాలక సంఘంలో స్పెషల్ ఆఫీసర్ పాలన ప్రారంభం కావడంతో పరిపాలన మరింత వేగంగా, సమర్థవంతంగా సాగుతుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకున్న వారి ఇంటికే సిలిండర్లు సరఫరా

*గ్యాస్ సిలిండర్ల ఆటోలను మార్గమధ్యంలో అడ్డుకునే వారిపై కఠిన చర్యలు.*



పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**కొమరోలు పెన్ పవర్ మార్చి 19.**

తమ గ్యాస్ గోడౌన్లో సిలిండర్ల కొరత లేదని, అందువల్ల గ్యాస్ సిలిండర్ కోసం ఆన్లైన్లో బుక్ చేసుకున్న ప్రతి ఒక్కరికి తమ సిబ్బంది ద్వారా డోర్ డెలివరీ చేస్తామని గిద్దలూరు ఎస్ వి ఎన్ యస్ భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. గ్రామాల వెలుపల గ్యాస్ సిలిండర్ల పంపిణీ తో వినియోగదారుల నిరసన అనే శీర్షికతో గురువారం పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందన లభించింది. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు స్పందిస్తూ, ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి గ్యాస్ సిలిండర్లు డోర్ డెలివరీ ఇచ్చేందుకు తమ సిబ్బంది ఆటోలతో కొమరోలు మండలం తో పాటు తమ వచ్చిన కొన్ని వదంతుల కారణంగా గ్యాస్ కొరత ఏర్పడిందనే అపోహ పడుతున్న కొందరు వినియోగదారులు గ్యాస్ సిలిండర్లు అందవనే ఆందోళనతో గిద్దలూరు లోని తమ గ్యాస్ గోడౌన్ నుంచి బయలుదేరిన ఆటోలను కొందరు గ్రామాల వెలుపల అడ్డగించి ఆటో డ్రైవర్ లను బెదిరిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని వారు తెలిపారు. ఆటోలను అడ్డుకున్నా, ఆటో డ్రైవర్ని బెదిరించినా, అలాంటి వారిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని వారు హెచ్చరించారు. కొమరోలు మండలానికి పంపించిన ఆటోలను ఇటీవల కొన్ని గ్రామాల ప్రజలు మార్గమధ్యంలోనే నిలిపివేసి ఆటో డ్రైవర్లను బెదిరిస్తూ సిలిండర్లు పొందుతున్నట్లుగా తమ ఫిర్యాదులు అందాయని వారు పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనల వలన ఆన్లైన్లో బుక్ చేసుకున్న వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ,సదరు విషయాన్ని వినియోగదారులు గమనించాలని వారు సూచించారు. తమ గ్యాస్ గోడౌన్లో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని , కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారంటూ కొందరు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని వారు కోరారు. ఆన్లైన్లో బుక్ చేసుకున్న వారికి డోర్ డెలివరీ ఇచ్చేందుకు ప్రతిరోజు తమ సిబ్బంది ఆటోలతో అన్ని గ్రామాలలో వీధులలో పర్యటించేందుకు ఏర్పాట్లు చేసామన్నారు. అందువల్ల వినియోగదారులు ఎలాంటి అపోహలకు, ఆందోళనకు గురికాకుండా ఆన్లైన్ ద్వారా గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకుని డోర్ డెలివరీ పొందాలని వారు కోరారు. ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకున్నప్పటికీ సకాలంలో గ్యాస్ సిలిండర్ అందని వినియోగదారులు తమ కార్యాలయానికి సమాచారం అందించి సహకరించాలని గిద్దలూరు లోని ఎస్ వి ఎన్ ఎస్ భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు కోరారు.

## జగన్‌తో కలిసి పంచాంగ శ్రవణంలో పాల్గొన్న తూమాటి





**కందుకూరు పెన్ పవర్ మార్చి 19**

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భారతి దంపతులు పంచాంగ శ్రవణం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులతోపాటు పంచాంగ శ్రవణం తదుపరి ఉగాది వేడుకలలో కుటుంబ సమేతంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ, వైకాపా బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు తూమాటి మాధవ రావు పాల్గొన్నారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. ఈ క్రమంలో తూమాటి మాధవరావు సతీమణి శిరీష, మాధవరావు కుమారుడను జగన్ మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించారు.



# నారాయణస్వామి దేవస్థానములో ఘనంగా ఉగాది వేడుకలు

*అంగరంగ వైభవంగా గ్రామోత్సవం*

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 19**

ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో భక్తి, ఆధ్యాత్మికత న వాతావరణంలో గురువారం గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరానికి శ్రీకారం చుట్టే ఈ పర్వదినంలో స్వామివారి దర్శనం కోసం భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామివార్లను మిట్టపాలెం, కోవిలంపాడు మాడ వీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. గ్రామ వీధులంతా మంగళ వాయిద్యాల నాదంతో మార్మోగగా, భక్తులు, గ్రామస్తులు హర్షధ్వానాలతో స్వామివారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య విశేష పూజలు నిర్వహించి, స్వామివారికి పుష్పాలంకరణ చేశారు. ఉగాది రోజున స్వామివారి దర్శనం, పూజలు చేయడం ద్వారా సకల శుభాలు కలుగుతాయని విశ్వాసంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భక్తులు ఇండ్ల ముందు నీరాజనాలు అర్పించి టెంకాయలు కొట్టి కర్పూర హారతులు సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు ఉగాది పర్వదినాన జరిగిన ఈ గ్రామోత్సవం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతోపాటు తెలుగు సంప్రదాయాలు సంస్కృతికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో అమడసాని కేశవరెడ్డి, గోను రాజశేఖర్, కొంగలేటి శేషారెడ్డి, పోలవరపు గురవయ్య, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# బస్టాండ్ సెంటర్లో చలివేంద్రం, మజ్జిగ పంపిణీ ప్రారంభం.

## యస్వంత్ సాయితేజ ట్రస్ట్, నేత్రపురి శ్రీరామ్ సేవక్ నిర్వహణ.

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ వై.వెంకటేశ్వర్లు

**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 19**

ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన బస్టాండ్ సెంటర్లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద యశ్వంత్ సాయితేజ మెమోరియల్ ట్రస్ట్ మరియు నేత్రపురి శ్రీరామసేవక్ ఆధ్వర్యంలో సంయుక్తంగా మంచినీటి చలివేంద్రము మరియు ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో చేతుల మీదుగా గ్రామస్తులకు మంచినీరు మరియు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు అద్దంకి అజయ్ బాబు మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమైందని ఈ వేసవిలో వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజల యొక్క దాహార్తిని తీర్చాలన్న సంకల్పంతో ఈ మంచినీటి చలివేంద్రం ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన తెలియజేశారు. నేత్రపురి శ్రీరామసేవక్ సభ్యులు ఎయిర్టెల్ చిన్న మాట్లాడుతూ గత సంవత్సరం కూడా మేము ఇదేవిధంగా మంచినీటి చలివేంద్రాన్ని మరియు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరాయంగా నాలుగు నెలల పాటు నిర్వహించి మండలంలోని ప్రజల మన్ననలు పొందామని, ఈ సంవత్సరం మా మిత్రులు అద్దంకి అజయ్ బాబు నిర్వహిస్తున్నటువంటి యశ్వంత్ సాయితేజ మెమోరియల్ ట్రస్ట్ మరియు నేత్రపురి శ్రీరామసేవక్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ మంచినీటి చలివేంద్రం మరియు ఉచిత చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, దాతల సహకారంతోనే ఏ




సేవ కార్యక్రమం అయినా విజయవంతంగా నడుస్తుందని ఆయన తెలియజేశారు. మిత్రులు అజయ్ బాబు నిర్వహిస్తున్నటువంటి యశ్వంత్ సాయితేజ మెమోరియల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వర్తించి అందరిచేత మన్ననలు పొంది ఉన్నారు. అలాంటి మా మిత్రులతో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వర్తించడం, మా రెండు సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమన్ని నిర్వర్తించటం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి




విచ్చేసిన ఎంపీడీవో వెంకటేశ్వరరావు గారిని ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి అజయ్ బాబు, ఎయిర్టెల్ చిన్న, ఇన్నమరి సుధాకర్ లు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. తదనంతరం యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్టు నిర్వాహకులు అజయ్ బాబు గారు గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉన్న వెంకటేశ్వర్లు, దామా వెంకటేశ్వర్లు, జోన్నలగడ్డ రవణమ్మ, రావూరి వేణుగోపాల్, పువ్వాడ వేణుగోపాల్, జంపాల ప్రసాదు, మలిశెట్టి ఏసుబాబు, గుడ్లూరు మండల బిజెపి మాజీ అధ్యక్షులు ఇన్నమూరి. సుధాకర్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు సన్నిశెట్టి గిరిబాబు, మాజీ సర్పంచ్ మేకపోతుల రాఘవయ్య, ఆర్యవైశ్య పెద్దలు తుమ్మలపెంట కొండయ్య శెట్టి, ఇన్నమూరి గరటయ్య, ఆర్యవైశ్య యువకులు, గుర్రం ఆదినారాయణ, చెన్నాయిపాలెం ఆంజనేయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

### వైయస్సార్ సిపి యువనేత కృష్ణ చైతన్య





**పొదిలి, పెన్ పవర్, మార్చి 19,**

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగగా వైఎస్సార్సీపీ యువనేత అన్నా కృష్ణ చైతన్య అభివర్ణించారు. గురువారం నాడు పట్టణంలోని ఎస్. కె . వి కళ్యాణమండపంలో ఆయన పేద ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం యువ నాయకులు ముల్లా జిందా బాషా, ముల్లా మన్సూర్ తో పాటు పలువురు యువకులు కృష్ణ చైతన్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 3 వరకు మంగినపూడిలో విద్యుత్ సరఫరా నిలిపివేత



**దొనకొండ మార్చి 19 పెన్ పవర్**

మండలంలో నీ మంగినపూడి విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా 20 - 3 - 2026 శుక్రవారం మంగినపూడి చిలకలపల్లి అనంతరం ఈ ఊర్లకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లుగా దొనకొండ మండల విద్యుత్ శాఖ ఏఈ షేక్ నాగూర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు కావున విద్యుత్ వినియోగదారులు రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన మంగినపూడి పంచాయతీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భైరవకోనలో ఉగాది పంచాంగ శ్రవణం వైభవంగా నిర్వహణ



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 19**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం, పర్యాటక పుణ్యక్షేత్రమైన భైరవకోనలోని భైరవేశ్వర స్వామి ఆలయంలో నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకుని గురువారం ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయ ట్రస్ట్ చైర్మన్ ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు, ఆలయ కార్యనిర్వాహణాధికారి వంశీ కృష్ణారెడ్డి సూచనలతో ఆలయ ప్రధాన అర్చకులు కంబాలదిన్నే వెంకట నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు నూతన సంవత్సర ఫలితాలను, గ్రహస్థితులను వివరించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పంచాంగ శ్రవణాన్ని ఆసక్తిగా విన్నారు. అనంతరం భైరవేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భైరవేశ్వర స్వామి, దుర్గామాత అమ్మవారిని, శివలింగాలను ప్రత్యేకంగా అలంకరించారు ఈ కార్యక్రమంలో అర్చకులు రామ్మూర్తి, సుధాకర్ శర్మ, కిషోర్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాలతో పరాభవ నామ సంవత్సర

# ఉగాది పర్వదిన వేడుకలు



**కొమరోలు పెన్ పవర్ మార్చి 19**

పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను కొమరోలు మండల ప్రజలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలు, ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఇంటిల్లిపాది అభ్యంగన స్థానాలు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు పాల్గొన్నారు. తీపి ,చేదు, వగరు, పులుపు, ఉప్పదనం తదితర షడ్రుచులు గల పదార్థాలతో ఉగాది పచ్చడిని తయారుచేసి పంపిణీ చేశారు. అనంతరం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొంటూ పరాభవ నామ సంవత్సరంలో అన్ని శుభాలు జరగాలని ,అందరం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఆశీర్వదించాలని దేవతామూర్తులను ప్రార్థించారు. ఉగాది పర్వదిన సందర్భంగా అల్లినగరం గ్రామంలో కులమతాలకు అతీతంగా యువతీ యువకులు వసంతం చల్లుకుంటూ ఆనందోత్సవాలు పంచుకున్నారు. మధ్యాహ్నం కుటుంబ సభ్యులందరూ బంధుమిత్రులతో కలిసి మిష్టాన్న భోజనాలు చేశారు. సాయంత్రం మూడు గంటల నుంచి ఆలయాల్లో జరిగిన పంచాంగ శ్రవణం కార్యక్రమానికి హాజరయ్యారు. వేద పండితులు పంచాంగ శ్రవణం చేసి రాశి ఫలాల ఆధారంగా భవిష్యత్తులో ఎదురయ్యే రాజపూజ్యం అవమానం ఆదాయం వ్యయం తదితర విషయాలను వివరించారు. అలీనగరంతోపాటు పలు గ్రామాలలో రైతులు ఏరువాక కార్యక్రమం చేపట్టారు. ఆ సందర్భంగా ఎద్దులను అందంగా అలంకరించి పొలాలకు వెళ్లి ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉగాది పర్వదిన సందర్భంగా పలు గ్రామాలలో పలు సాంస్కృతి కార్యక్రమాలు, పోటీలు నిర్వహించి విజేతలను అభినందిస్తూ బహుమతులు అందించి ప్రోత్సహించారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పంచాంగ శ్రవణం

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 19**


శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ, ఉగాది పర్వదినం తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగన్నారు. పంచాంగ శ్రవణం ద్వారా రాబోయే సంవత్సరంలో జరిగే గ్రహస్థితులు, వర్షపాతం, వ్యవసాయ పరిస్థితులు, ప్రజల ఆర్థిక స్థితిగతులపై అవగాహన కలుగుతుందని అన్నారు. రైతులు దేశానికి వెన్నెముకలుగా ఉన్నారని పేర్కొంటూ, ఈ సంవత్సరంలో మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కష్టానికి తగిన ఫలితం దక్కాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం , వ్యవసాయాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ప్రజలందరూ కొత్త సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానిస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శ్రీ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్రం , గిద్దలూరు నియోజకవర్గం




మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హాజరైన వారికి పంచాంగ పుస్తకాలు తీర్థప్రసాదాలు నొసంగారు.

# మంచి-చెడులను సమానంగా స్వీకరించాలి..

## ఎస్సై సాంబ శివరావు



**పుల్లల చెరువు పెన్ పవర్ మార్చి 19**

ఉగాది పండుగ తెలుగు ప్రజలకు ప్రత్యేకమైన పర్వదినమని ఎస్సై సాంబ శివరావు అన్నారు. పుల్లల చెరువు మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ కళా ప్రాంగణంలో ఉగాది సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది అనేది షడ్రుచుల సమ్మేళనం అని, జీవితం లో ఎదురయ్యే విభిన్న అనుభవాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు మనుషుల జీవితంలో కలిగే సుఖదుఃఖాలను, విజయాపజయాలను సూచిస్తాయని వివరించారు. సంవత్సరమంతా ఎదురయ్యే మంచి-చెడులను సమానంగా స్వీకరించి, సంయమనంతో ముందుకు సాగాలని ఈ పండుగ మనకు బోధిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, శాంతి నెలకొనాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళా ప్రాంగణ సభ్యులు కే.జే. రఘు, ఉప్పల హనుమంతు, ఆర్మీ బుజ్జి, జీవి గురునాదం, చిల్లంచెర్ల సుబ్బారావు, గాజులపల్లి కిష్టయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచి నల్లగుంట్ల బొంతపల్లి పొట్టి పల్లి వ్యవసాయ మోటార్లకు త్రీఫేస్‌తో విద్యుత్ సరఫరా



**కొమరోలు పెన్ పవర్ మార్చ్ 19**

కొమరోలు మండలం పవర్ గ్రిడ్ టవర్స్ పని నిమిత్తం 33 /11 కేవీ నల్లగుంట్ల సబ్ స్టేషన్ పరిధిలోని నల్లగుంట్ల, బొంతపల్లి ,పొట్టి పల్లి గ్రామాల వ్యవసాయ మోటార్లకు ఈనెల 20వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్ణయించిన సమయాలలో త్రీఫేస్ తో విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నామని కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. సదరు మూడు గ్రామాల కు చెందిన రైతుల విద్యుత్ మోటార్లకు 20 తేదీ నుండి 27వ తేదీ వరకు ఉదయం 3 గంటల నుండి 9 గంటల వరకు, అలాగే సాయంత్రం మూడు గంటల నుండి 6 గంటల వరకు త్రీఫేస్ తో విద్యుత్ సరఫరా చేయనున్నట్లుగా ఆయన తెలిపారు .కావున సదరు మూడు గ్రామాలలోని రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా ఉగాది ఉత్సవం



**దొనకొండ మార్చి 19 పెన్ పవర్**

మండల కేంద్రంలోని విరాట్ నగర్లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో ఉగాది శ్రీ పరాభవనామ సంవత్సరం పర్వదినం సందర్భంగా దొనకొండ శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసి ఉన్న శ్రీ గోవిందమాంబ సమేతశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ విశ్వేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం వచ్చిన భక్తులకు ఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి షడ్రుసులతో కూడిన ఉగాది పచ్చడి భక్తులకు అందజేశారు.

# నారాయణస్వామి సన్నిధిలో పంచాంగ శ్రవణం





**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 19**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు నూతన సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన ఆవరణలో ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు సమక్షంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం జరిగింది. కురిమేటి సుబ్రమణ్యం వారిచే పంచాంగ శ్రవణము జరిగింది ఈ సందర్భంగా పంచాంగాన్ని ఆలయ అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ భక్తులకు చదివి వినిపించారు. నూతన సంవత్సర ఫలితాలు, గ్రహస్థితులు, ప్రజల జీవన విధానంపై ప్రభావం వంటి అంశాలను వివరంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు మాట్లాడుతూ, ఉగాది పండుగ తెలుగు ప్రజల జీవితంలో ఎంతో ముఖ్యమైందని తెలిపారు. ఉగాది అనేది కొత్త ఆరంభాలకు సంకేతమని, ప్రతి ఒక్కరూ సత్సంకల్పాలతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించాలని సూచించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించాలని ఆకాంక్షించారు. పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మంకాల శివప్రసాద్ శర్మను దేవస్థానం తరఫున ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పాల్గొని పంచాంగ శ్రవణాన్ని ఆసక్తిగా విన్నారు.

# అకాల వర్షం దెబ్బకు వరి పంట నష్టం



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 19**

మండలంలోని పుల్లగూరపల్లి పంచాయతీ పరిధిలోని గోరింటపల్లి, పందిళ్ళపల్లి గ్రామాల్లో కురిసిన వర్షాల కారణంగా కోతకు వచ్చిన వరి పంట పూర్తిగా తడిసి, సుమారు 15 మంది రైతులు నష్టాన్ని చవిచూశారు. పంట కోత పూర్తిచేసిన రైతులు వరి కట్టలను పొలాల్లోనే నిల్వ ఉంచారు. సాయంత్రం సమయంలో ఒక్కసారిగా కురిసిన అకాల వర్షం పంటను తడిచేసింది. తడిసిన వరి గింజలు నేలపై రాలిపోవడంతో పాటు, నిల్వకు అనువుగా లేకపోవడం వల్ల పంట నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు వ్యవసాయ శాఖ అధికారులు పంట పొలాలను పరిశీలించి నష్టానికి సంబంధించిన వివరాలను సేకరించి పై అధికారులకు నివేదికను సమర్పించి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# మూలపేట గ్రామంలో పంచాంగ శ్రవణం.....



**పిఠాపురం, పెన్ పవర్ మార్చి 19**

కాకినాడ జిల్లా, యు. కొత్తపల్లి మండలం, మూలపేట గ్రామంలో ఉగాది సందర్భంగా బలభద్ర,సుభద్ర,జగన్నాధ స్వామి, శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీ సత్య నారాయణ స్వామి వారి దేవస్థానం నందు ప్రధాన అర్చకులు దేవరకొండ శ్రీనివాస్ శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాయవరపు సంజీవరావు పుణ్య దంపతులు ఆధ్వర్యము లో పంచాంగ శ్రవణం వినిపించారు.సదరు పంచాంగ శ్రవణం ద్వారా గ్రామంలో ప్రజలు నామ ధ్యేయములతో ఆచాళ్ళ సూర్య నారాయణ మూర్తి (సూరిబాబు) పండితులు వారిచే పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాయవరపు సంజీవరావు దంపతులు, రాయవరపు సుబ్బారావు( అడ్వకేట్) చింతా సూర్యనారాయణ మూర్తి(సూరిబాబు) ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మాడుగుల ఈశ్వరరావు,ఆలయ ప్రధాన అర్చకులు దేవరకొండ శ్రీనివాస్ శర్మ, గ్రామ పెద్దలు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్వామి వారికి సారిపల్లి నాగరత్నం, సారిపల్లి వీర వెంకట సత్యనారాయణ, వారి కుటుంబ సభ్యులు ప్రసాద వితరణ చేశారు.

# నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న లోకేష్‌కు కృతజ్ఞతలు

## - మాజీ ఎమ్మెల్యే దివి శివరాం



**కందుకూరు పెన్ పవర్ మార్చి 19:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఐటి శాఖ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర సందర్భంగా నిరుద్యోగ యువతీ , యువకులకు ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పడమే కాకుండా వరుసగా రెండవ సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఉగాది పర్వదినం సందర్భంగా విడుదల చేయడం అంటే నిరుద్యోగుల పట్ల లోకేష్ బాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కందుకూరు మాజీ ఎమ్మెల్యే , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం అన్నారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 16 వేలకు పైగా ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు , 5500 కానిస్టేబుల్ ఉద్యోగాలు , 900 పైగా గ్రూప్ 2 ఉద్యోగాలకు నియమాక పత్రాలు అందించడమే కాకుండా ప్రైవేట్ రంగంలో లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగుల మనసులను గెలుచుకున్న ఏకైక నాయకుడు లోకేష్ బాబు అని శివరాం ప్రశంసల వర్షం కురిపించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని మాయమాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని మాట తప్పడం - మడమ తిప్పడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్యేనని శివరాం ధ్వజమెత్తారు. లోకేష్ బాబు నిరుద్యోగులకు అండగా నిలుస్తూ 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వ , ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంటే చూస్తూ ఓర్వలేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్టుల్లో కేసులు వేస్తూ నిరుద్యోగుల పట్ల కక్ష తీర్చుకుంటూ వారి జీవితాలతో చెలగాట మాడటంపై శివరాం మండిపడ్డారు. తాతకు తగిన మనవడిగా , తండ్రికి తగ్గ తనయుడిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో లోకేష్ బాబుకు సాటి ఎవరూ రారని దానిని అధిగమించాలంటే లోకేష్ బాబుకే సాధ్యమని శివరాం తన అభిప్రాయాన్ని మీడియా ముఖంగా వెల్లిబుచ్చారు. ఉగాది పర్వదినం సందర్భంగా లోకేష్ బాబు నిరుద్యోగులకు శుభవార్త చెబుతూ 10వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంపై నిరుద్యోగులు ఆనందాన్ని వెల్లుబుచ్చుతున్నారని , ఇటువంటి ఉద్యోగ అవకాశాలు భవిష్యత్తులో మరెన్నో కల్పించి భావితరాలకు ఆదర్శ నాయకుడిగా లోకేష్ బాబు నిలుస్తాడనే విశ్వాసం బలంగా ఉందని శివరాం కొనియాడారు.

# మొక్కజొన్న రైతులను నట్టేట ముంచిన ఆర్గనైజర్లు



**పెన్ పవర్, అర్ధవీడు, మార్చి 19**

మొక్కజొన్న ఆర్గనైజర్లు మొక్కజొన్న రైతులను అధిక దిగుబడి వస్తుందని మోసపూరితమైన మాటలు చెప్పి పొలాలను సాగు చేయించారు. రైతులు ఆరుగాలం పండించిన పంట కు ఆరటన్ను మాత్రమే దిగుబడి రావడంతో లక్షల రూపాయలు నష్టపోవాల్సి వస్తుంది. వివరాల మేరకు రాచర్ల మండలం ఆకవీడు గ్రామానికి చెందిన ప్రతాప్ రెడ్డి అనే ఆర్గనైజర్ 35 మోడల్స్ అని విత్తనాలు ఇచ్చే 4 టన్నులు వస్తుందని రైతులుకు ఆశలు చెప్పారు. . చివరికి ఆరుగాలం పండించిన రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కేవలం ఆరటన్ను దిగుబడి రావందో లబోదిబో మంటున్నారు. దీంతో రైతు ఒక్కొక్క టన్నుకు దాదాపు 50 వేల రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు. టన్నుకు 35 వేల రూపాయలని కేటాయించారు. కేవలం అరటన్ను రావడంతో రైతులు ఒక్కొక్క ఎకరానికి రూ 35000లు చొప్పున నష్ట పోతున్నారు. దీంతో ఆందోళనకు దిగిన రైతులు లారీని ఆపేసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అనంతరం స్థానిక వ్యవసాయ అధికారికి తెలియజేశారు. ఈ విషయాన్ని జిల్లా రైతు సంఘం నాయకులు గాలి వెంకటరామిరెడ్డికి కూడా తెలియజేసినట్టు రైతులు పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీ పరాభ నామ సంవత్సర ఉగాది వేడుకలు



**అమలాపురం, పెన్ పవర్ మార్చి 19**

మండలం పాత బండారులంక శ్రీ భువనేశ్వరి సమేత త్రయంభ కేశ్వర స్వామి ఆలయంలో..శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ శైలం మాజీ ట్రస్టీ చింతా శంకర మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు సుమారు 200 మంది సామూహిక కుంకుమ పూజలు చేశారు. సద్గురువు సత్యనారాయణ పౌరోహిత్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమోడా చైర్మన్ అల్లాడ సోంబాబు పాల్గొని 11 మంది పండితులు ను పండిత సత్కరించురి ..ప్రముఖ కార్టూనిస్టు జాతీయ అవార్డు గ్రహీత మాడా రాము కి, ఉగాది పురస్కారం సోంబాబు అందించి సత్కరించారు. అనంతరం మహిళలకు రవికల ముక్క తో కూడిన తాశీబులాలు ను చంద్రకళ అందించారు .చింతా అత్తి లింగం,పిచ్చిక వెంకన్న,పిచ్చిక శ్యామ్,బల్ల వెంకటేశ్వరరావు, పడవల బాలాజీ,కొండా శ్రీనివాసరావు ఏడుకొండలు, గుమ్మడి రాజు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా ఉగాది సంబరాలు

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 19**

మండలవ్యాప్తంగా నూతన సంవత్సరాది ఉగాది పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే ప్రజలు నిద్రలేచి ఇంటింటా స్నానాలు ఆచరించి, కొత్త బట్టలు ధరించి పండుగకు శ్రీకారం చుట్టారు. ఇళ్ల ముందు రంగవల్లులు వేసి, మామిడి తోటలతో తలుపులను అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఉగాది ప్రత్యేకతగా భావించే ఉగాది పచ్చడిని ప్రతి ఇంటిలో సిద్ధం చేశారు. చింతపండు, బెల్లం, మామిడి, మిరపకాయ, ఉప్పు, వేపపువ్వులతో తయారయ్యే ఈ పచ్చడి జీవనంలో ఎదురయ్యే ఆరు రుచులను సూచిస్తుందని పెద్దలు చెబుతున్నారు. సుఖం, దుఃఖం, కోపం, ఆశ్చర్యం, భయం, విరక్తి వంటి అనుభూతులను సమానంగా స్వీకరించాలని ఈ పచ్చడి ద్వారా సందేశం అందిస్తుందని విశ్వాసం. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు నిర్వహించి ప్రత్యేక దర్శనాలను కల్పించారు. కొంతమంది భక్తులు కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొని నూతన సంవత్సరంలో శు భఫలితాలు కలగాలని ప్రార్థించారు.

ఈ సందర్భంగా పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు నూతన తెలుగు సంవత్సర ఫలితాలు, గ్రహగతులు, వర్షపాతం, వ్యవ పరిస్థితులు, ప్రజల జీవన విధానంపై ప్రభావం వంటి అంశాలను వివరించారు. పంచాంగ శ్రవణాన్ని ఆసక్తిగా విన్న భక్తులు తమ రాజ ఫలితాలను తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు ఉగాది సందర్భంగా పెద్దలు చిన్నవారికి ఆశీర్వాదాలు అందించగా బంధుమిత్రులతో కలిసి పండుగను ఆనందంగా గడిపారు సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన ఉగాది వేడుకలు మండలంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక తో ఘనంగా నిర్వహించారు



# అందరికి శుభ ఫలాలు అందాలి

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 19**

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ నాయకులు పట్టణంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, అభివృద్ధి, ఆయురారోగ్యాలు కలగాలని,శుభ ఫలాలు అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గుడూరి ఎరిక్షన్ బాబు, ఎ యం సి చైర్మన్ సుబ్బయ్య, యం ఈ ఓ అంజనేయులు, రవీంద్ర హాస్పిటల్ డాక్టర్ సందీప్, ఆదిత్య వొకేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సేనా రెడ్డి తదితరులను కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఓ నాయకులు మాట్లాడుతూ ఉగాది పండుగ భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి కొత్త సంవత్సరం మనలో సానుకూల మార్పులకు దారి తీసేలా ఉండాలని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సహనం, పరస్పర గౌరవం పెంపొందించుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఓ కోస్తా ఆంధ్ర రీజినల్ పి ఆర్ ఒ మీడియా సెక్రటరీ రియాజ్, మార్కాపురం జిల్లా అధ్యక్షుడు సఫియుల్లా, పట్టణ అధ్యక్షుడు ఇర్ఫాన్, క్యాంపస్ సెక్రటరీ నాసర్, సభ్యులు వసీఖ్ తదితరులు పాల్గొన్నారు.



